క్లుప్తంగా

శ్రీవారి సేవలో ఆర్టీసీ ఎండీ

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయాన్ని రాష్ట్ర డీజీపీ, ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు బుధవారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థానం అధికారులు, అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు ఆయనకు స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలికి, శ్రీవారి మెమెంటోను, ప్రసాదాలను అందజేశారు. భీమడోలు సీఐ వెంకటేశ్వరరావు, ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి సాయం

నల్లజర్ల: అయ్యవరంలో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి అల్లే గణేష్‌కి చెందిన తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో సామగ్రి కాలిబూడిదయ్యింది. దాదాపు లక్ష రూపాయల ఆస్తినష్టం జరిగినట్టు అంచనా. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ జనసేన కన్వీనర్ టొడ్డిగర్ల సువర్ణరాజు బుధవారం ఆ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబానికి రూ.10 వేలు, 2 బస్తాల బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందజేశారు.

సందడిగా హోలీ వేడుకలు

చాగల్లు: మండలంలో హోలీ సంబరాలను బుధవారం ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నారులు, యువత ఒకరిపై ఒకరు రంగులను చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషంగా గడిపారు.

ఘనంగా బాబా ఆలయ వార్షికోత్సవం

నల్లజర్ల: అనంతపల్లిలో షిరిడీ సాయి ఆలయ 25వ వార్షికోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు ఉదయం కాకడ హారతితో ప్రారంభమయ్యాయి. సాయి నాథునికి అభిషేకాలు, హారతులు, ప్రత్యేక పూజలు చేశారు. నల్లజర్ల అభయ ఆంజనేయ భజనమండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం అనంతరం శేజ్ హారతితో మొదటి రోజు కార్యక్రమాలు ముగిశాయి.

సమాజంలో మహిళలకు సముచిత స్థానం

- కొవ్వూరు డీఎస్పీ వర్మ
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- తాళ్లపూడి ఎస్సై ఆధ్వర్యంలో పలువురికి సన్మానాలు



తాళ్లపూడిలో మండలంలోని మహిళా పోలీసులను సత్కరిస్తున్న డీఎస్పీ, సీఐ, ఎస్సై తదితరులు

తాళ్లపూడి: ప్రస్తుత సమాజంలో మహిళలకు సముచిత స్థానం కల్పించారని, అన్ని రంగాల్లో పురుషతో పోటీ పడి మరీ రాణిస్తున్నారని కొవ్వూరు డీఎస్పీ వర్మ అన్నారు. మండలంలోని పలు చోట్ల అంతర్జాతీయ మహిళా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. బల్లిపాడులోని కాకర్ల రామయ్య కల్యాణ మండపంలో తాళ్లపూడి ఎస్సై కె.వెంకటరమణ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళా కానిస్టేబుళ్లను, సచివాలయ మహిళా పోలీసులను, పోలీసుల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. డీఎస్పీ, సీఐలను, ఎస్సైను సత్కరించారు. పలువురు పోలీసులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్పీ వర్మ మాట్లాడుతూ పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఉంటే ఆత్మ సంతృప్తి ఉంటుందని అన్నారు. అందరి క్షేమం కోరే తాము నిరంతరం విధి నిర్వహణలో చట్టాలపై అవగాహన ఉంటే ఉద్యోగం మరింత సులభమవుతుందన్నారు. కొవ్వూరు రూరల్ సీఐ రమణ, కొవ్వూరు, చాగల్లు ఎస్సైలు సతీష్, రమేష్, ఏఈ సీహెచ్ వెంకటరావు, పెదపూడి ఏఎస్‌వో మాధురి, బల్లిపాడు ఉప సర్పంచ్ దమయంతి, తదితరులు పాల్గొన్నారు. తాళ్లపూడి మాంటిస్సోరీ హైస్కూల్‌లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సత్కరించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

చాగల్లు: స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం జరిగిన మహిళా దినోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన వెలుగు ఏపీఎం ఎన్.మంగాయమ్మ మహిళలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పలువురు మహిళలను సత్కరించారు. డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు.

విద్యతోనే మహిళల అభ్యున్నతి

నిడదవోలు రూరల్: విద్యతోనే మహిళల అభ్యున్నతి సాధ్యమవుతుందని ఎస్వీడీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రుద్ర అన్నారు. పట్టణంలోని వాకర్స్ గ్రౌండ్‌లో వాకర్స్ క్లబ్, వనితా వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రుద్ర, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సరితదేవి, డాక్టర్లు కొల్లి స్వాతి, వేములపల్లి కవితలను వాకర్స్‌క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. వాకర్స్‌క్లబ్ గవర్నర్ శనగన కృష్ణమూర్తి, క్లబ్ అధ్యక్షుడు రాజారామ్‌మోహన్‌రాయ్, వనిత వాకర్స్‌క్లబ్ అధ్యక్షురాలు ఎ.శ్రీలక్ష్మి, సభ్యులు చంద్రకళ, గంగకుమారి, చిలకల లక్ష్మి, రేష్మ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నిడదవోలు రూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచ్ బయ్యే రాధారాణి అన్నారు. తాడిమళ్ల సచివాలయాల్లో మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. పంచాయతీ మహిళా వార్డు సభ్యులను, సచివాలయ కార్యదర్శి మేరి సంయుక్తను ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి టి.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి: స్థానిక రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయిని ఆచంట రామలక్ష్మి, వీరవల్లి శేషుమణిలను సన్మానించారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెలుగు ఏపీఎం మంగాయమ్మ

మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

కొవ్వూరు: సమాజంలో మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మహిళపై ఉందని ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జేబీటీఎస్ దేవి పేర్కొన్నారు. పట్టణంలో 11వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. మహిళ రక్షణ చట్టాలను వివరించారు. న్యాయవాదులు కె.ప్రసాద్, ఎం.శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నీ రంగాల్లోను రాణించాలని, మహిళా సాధికారిత దిశగా అడుగులు వేయాలని జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి పి.అన్నపూర్ణ పేర్కొన్నారు. పట్టణంలో జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి కోర్టులో సిబ్బందికి వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు న్యాయమూర్తి అన్నపూర్ణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వర రావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.ధర్మరాజు, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జేబీటీఎస్ దేవి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మహిళలకు అన్నీ రంగాల్లో అత్యధిక ప్రాముఖ్యతను ఇస్తుందని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఆమె మాట్లాడారు. కళాశాలలో 180 మంది విద్యార్థులకు విజయ లక్ష్మి చేతుల మీదుగా ఎగ్జామ్ ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు.

మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే తలారి



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తలారి, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి

నల్లజర్ల: గోపాలపురం నియోజకవర్గ స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అచ్చన్నపాలెం కాకర్ల వారి కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కేక్ కట్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంక జయలక్ష్మి, జెడ్పీటీసీ ముప్పిడి లక్ష్మి, పొట్టి స్వర్ణలత, కాకులపాటి లలిత, జొన్నకూటి శామ్యూల్, ద్వారకాతిరుమల ట్రస్టు బోర్డు మెంబరు పెద్దిరెడ్డి జ్యోతి పాల్గొన్నారు.

భూముల రీసర్వేకు రైతులు సహకరించాలి

దేవరపల్లి: గ్రామాల్లో నిర్వహిస్తున్న భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని దేవరపల్లి తహసీల్దార్ ఎం.రామకృష్ణ కోరారు. మండలంలోని లక్ష్మీపురం, కురుకూరు, కొండగూడెం, త్యాజంపూడి గ్రామాల్లో డ్రోన్ సర్వే నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఈ సర్వేను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోనెల్లి ధనలక్ష్మి, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, మండల సర్వేయర్ వి. కృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

నీరు-పొదుపుపై వర్క్ షాపు



నీరు-పొదుపు ఆవశ్యకతపై మాట్లాడుతున్న ప్రొఫెసర్ పావని

నల్లజర్ల: భవిష్యత్తు తరాల అవసరాల కోసం నీటి వినియోగంపై జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రవిశ్వవిద్యాయలం సివిల్ విభాగం ప్రొఫెసర్, ఉన్నత్ భారత్ అభియాన్ ప్రాంతీయ కోఆర్డినేటర్ డాక్టరు బి.పావని సూచించారు. ప్రకాశరావుపాలెం వైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నీరు-పొదుపు ఆవశ్యకతపై జరిగిన వర్క్‌షాపులో పావని ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ ఇంజినీరింగ్ కళాశాల పరిధిలో 5 గ్రామాలను ఎంపిక చేసి నీటి ప్రాధాన్యతపై విద్యార్థులు అధ్యయనం చేసి రిపోర్టు సబ్‌మిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ రిపోర్టులో అంశాలను కేంద్రమానవ వనరులశాఖ పరిశీలించి తగు నిర్ణయం తీసుకొని లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రిన్సిపాల్ కె.అరవింద కుమార్ అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో భీమవరం ఎస్ఆర్‌కే కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టరు టి.రాంబాబు, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఆకుల త్రిమూర్తి ఈవిషయంపై మాట్లాడారు. ప్రకాశరావు పాలెం, ఆవపాడు, సింగరాజుపాలెం, తెలికిచెర్ల, పడమర చోడవరం గ్రామాలను కళాశాల విద్యార్థులు దత్తత తీసుకున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి డాక్టరు ఏఎస్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ భరత్‌కుమార్, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువుల్లో పూడిక తొలగించాలని వినతి

పెరవలి: జిల్లాలో రజకులకు కేటాయించిన చెరువుల్లో పూడికను తొలగించాలని జిల్లా రజక సంఘం అధ్యక్షుడు ఆర్.కట్లయ్య కోరారు. పెరవలిలో డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఈఓపీఆర్‌డీ నర్సింహమూర్తికి రజకులతో కలిసి బుధవారం ఆయన అందించారు. రజకులకు కేటాయించిన చెరువులు పూడికపోయి ఉన్నాయని, వాటిని ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి చేయాలని కోరారు. పెరవలి మండలంలో కానూరు అగ్రహారం, ముక్కామలలో రజకుల చెరువులను తవ్వకాలు చేయడానికి ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఒప్పుకున్నారని అలాగే అధికారులకు విన్నవించుకుంటే ఏప్రిల్‌లో తవ్వకాలు చేయిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. జిల్లా రజక నేతలు వి.శ్రీనివాస్, కొమ్మటి మురళి, వీర్రాజు, సాంబయ్య, అగ్రహారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆగిన బతుకు బండి

- గామన్ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం
- యువకుడితో పాటు గుర్రం మృతి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): పెళ్లిళ్లలో వధూవరులను ఊరేగించేది ఆ గుర్రపు బండే.. వేడుకలకు మరింత కళ తెచ్చే ఆ బతుకు చక్రం ఆగిపోయింది.. అనుకోని ప్రమాదం నిర్వాహకుడితో పాటు ఆ బండిని చిదిమేసింది.. గామన్ ఇండియా బ్రిడ్జిపై బుధవారం ఓ గుర్రపు బండిని లారీ ఢీకొంది. ఈ ఘటనలో ఒక వ్యక్తితో పాటు గుర్రం మృతి చెందగా, మరొకరు, గుర్రం గాయాల పాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం...కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామానికి చెందిన సిద్దిగాని వెంకటేష్ (23) వివాహ కార్యక్రమాలకు గుర్రం బండిని అద్దెకు ఇస్తుంటారు. వధూవధూరులను గుర్రం బండిపై తీసుకెళ్లే పని చేస్తుండేవారు. ఈ నేపథ్యంలో కాకినాడలో జరిగే ఓ వివాహానికి గుర్రపు బండిని, రెండు గుర్రాలను తీసుకుని టాటా ఏస్ వాహనంలో తీసుకెళ్తున్నాడు. కొవ్వూరు దాటిన తర్వాత కాతేరు సమీపంలోని వచ్చేసరికి గామన్ బ్రిడ్జిపై గుర్రపు బండిని తీసుకెళ్తున్న వాహనం టైర్ పంక్చర్ అయ్యింది. దీంతో వాహనంలోని గుర్రపు బండిని, గుర్రాలను కిందకు దింపి పంక్చర్ వేసుకుంటున్నాడు. ఆ సమయంలో వేగంగా వస్తున్న లారీ వీరిని బలంగా ఢీకొంది. దీంతో గుర్రపు బండి నుజ్జునుజ్జు అయ్యింది. లారీ వెంకటేష్ మీద నుంచి వెళ్లిపోయింది. ఈ సంఘటనలో రోడ్డుపై ఉన్న గుర్రం, వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలవ్వగా మరో గుర్రం కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. ఈ ప్రమాదంతో బ్రిడ్జిపై ట్రాఫిక్ స్తంభించింది. ఈ విషయం తెలుసుకున్న మూడో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంకటేష్ మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. చనిపోయిన గుర్రాన్ని ప్రభుత్వ పశువుల ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.



గుర్రంపై మృతుడు వెంకటేష్ (ఫైల్)



ప్రమాద స్థలం వద్ద దెబ్బతిన్న గుర్రం బండి

దొమ్మేరులో విషాదం

కొవ్వూరు: గామన్ బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటేష్ మృతితో దొమ్మేరులో విషాదఛాయలు అలముకున్నాయి. ఇతనికి తల్లిదండ్రులతో పాటు ఒక సోదరి ఉంది. కుటుంబానికి ఇతనే జీవనాధారం. అతని శ్రమ మీదే కుటుంబం నడుస్తోంది. ఈ ఘటనతో వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వెంకటేష్‌కు మేనకోడలితో వివాహం చేయాలని అనుకున్నారు. ఇంతలో ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుడు వెంకటేష్ తాత, తండ్రి గుర్రపు బండి నడిపే జీవనం సాగించేవారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

రీజనల్ ఆఫీస్, కె.కె.ఎస్ కాంప్లెక్స్, ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా, ఫోన్ నెం.08812-230938/ 233227

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన దిగువ తెలిపిన ఆస్తులను అధీకృత అధికారి స్వాధీనం చేసుకొనడమైనది. ... "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే" "ఉన్నది ఉన్నట్లుగానే స్థితిలో" "ఏటువంటి సహాయం లేని" పద్ధతిలో విక్రయించబడును. ... 28.03.2023 తేదీన ఎమ్‌ఎస్‌టిసి M/s.MSTC, Portal for E-Auction www.mstcecommerce.com ఆన్‌లైన్‌లో ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

దూబచర్ల బ్రాంచ్, ఫోన్ నెం. : 08818-271232

1. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1. శ్రీ మాజేటి నాగ శ్రీనివాసరావు, తండ్రి : మాజేటి సత్యనారాయణ, డోర్ నెం. 7-120, గొల్లగూడెం గ్రామం, ఉంగుటూరు మండలం, ప.గో.జిల్లా-534112. 2. శ్రీ ...
బకాయిమొత్తం: రూ.10,26,805.96 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.1 : ... గొల్లగూడెం గ్రామం, డి.నెం.7-120, ఆర్ ఎస్ నెం.791/2బి లో 114 చ.గ.ల విస్తీర్ణం గల భూమి మరియు నివాస భవనం ...

రిజర్వు ధర : రూ.11,00,000/- | ధరావత్తు (10%) : రూ.1,10,000/-

ఆస్తి నెం.2 : ... డి.నెం.7-120, ఆర్ ఎస్ నెం.791/2బి లో 75 చ.గ.ల విస్తీర్ణం గల భూమి మరియు నివాస భవనం ...

రిజర్వు ధర : రూ.6,12,000/- | ధరావత్తు (10%) : రూ.61,200/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.196811980050000 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దూబచర్ల బ్రాంచ్. IFSC Code UBIN0819689

ఏలూరు మెయిన్ బ్రాంచ్, ఫోన్ నెం.: 08812-252038

2. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : ...

రిజర్వు ధర : రూ.28,00,000/- | ధరావత్తు (10%) : రూ.2,80,000/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.012311980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏలూరు మెయిన్ బ్రాంచ్. IFSC Code UBIN0801232

జంగారెడ్డిగూడెం బ్రాంచ్, ఫోన్ నెం. : 08821-225235

3. ...

రిజర్వు ధర : రూ.41,00,000/- | ధరావత్తు (10%) : రూ.4,10,000/-

4. ...

రిజర్వు ధర : రూ.12,15,000/- | ధరావత్తు (10%) : రూ.1,21,500/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.025911980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జంగారెడ్డిగూడెం బ్రాంచ్. IFSC Code UBIN0802590

కొవ్వూరు బ్రాంచ్, ఫోన్ నెం. : 08813-231508

5. ...

రిజర్వు ధర : రూ.23,95,000/- | ధరావత్తు (10%) : రూ.2,39,500/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.031811980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొవ్వూరు బ్రాంచ్. IFSC Code UBIN0803189

కొయ్యలగూడెం బ్రాంచ్, ఫోన్ నెం: 08821-236265

6. ...

రిజర్వు ధర : రూ.7,81,000/- | ధరావత్తు (10%) : రూ.78,100/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.082411980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొయ్యలగూడెం బ్రాంచ్. IFSC Code UBIN0808245

మెయిన్ బజారు బ్రాంచ్ - ఏలూరు, ఫోన్ నెం: 08812-222426

7. ...

రిజర్వు ధర : రూ.20,45,700/- | ధరావత్తు (10%) : రూ.2,04,570/-

8. ...

రిజర్వు ధర : రూ.29,75,000/- | ధరావత్తు (10%) : రూ.2,97,500/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.124211980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బజారు బ్రాంచ్ - ఏలూరు, IFSC Code UBIN0812421

రామచంద్రరావు పేట బ్రాంచ్ - ఏలూరు, ఫోన్ నెం: 08812-230608

9. ...

రిజర్వు ధర : రూ.20,54,000/- | ధరావత్తు (10%) : రూ.2,05,400/-

రిజర్వు ధర : రూ.11,20,000/- | ధరావత్తు (10%) : రూ.1,12,000/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.046811980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామచంద్రరావుపేట బ్రాంచ్ - ఏలూరు, IFSC Code UBIN0804681

నల్లజర్ల బ్రాంచ్, ఫోన్ నెం: 08818-277779

10. ...

రిజర్వు ధర : రూ.15,30,000/- | ధరావత్తు (10%) : రూ.1,53,000/-

11. ...

రిజర్వు ధర : రూ.17,00,000/- | ధరావత్తు (10%) : రూ.1,70,000/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.235111980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్లజర్ల బ్రాంచ్. IFSC Code UBIN0823511

తాడేపల్లిగూడెం బ్రాంచ్, ఫోన్ నెం. : 08818-222906

12. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1. శ్రీ ఐడిగంటి ప్రసాద్ (రుణగ్రహీత), తండ్రి : రామారావు, డి.నెం.13-4-20/6, ఐర్‌అర్ పేట, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534102. 2. శ్రీ ఐడిగంటి త్రిమూర్తులు, (కో-రుణగ్రహీత), తండ్రి : రామారావు, డి.నెం.13-4-20/6, ఐర్‌అర్ పేట, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534102. 3) శ్రీమతి ఐడిగంటి నాగమణి, (హామీదారు), భర్త : రామారావు, డి.నెం.13-4-20/6, ఐర్‌అర్ పేట, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534102.
బకాయిమొత్తం: రూ.8,05,157.50 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : తాడేపల్లిగూడెం టౌన్ & మండలం, ... డోర్ నెం.13-4-20/6, ఆర్.యస్.నెం.11/2 వద్ద 170 చ.గ.ల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ భూమి మరియు భవనము శ్రీ ఐడిగంటి ప్రసాద్ & శ్రీ ఐడిగంటి త్రిమూర్తులు గార్ల పేరున గల ఆస్తి.

రిజర్వు ధర : రూ.46,52,000/- | ధరావత్తు (10%) : రూ.4,65,200/-

13. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ వేములమండ శ్రీ నాగ కోదండ సత్యనారాయణరాజు, తండ్రి: వేములమండ వెంకటరాజు, ఫ్లాట్ నెం.304, సూర్య చంద్ర టవర్స్, డి.నెం.7-40-1, 7వ బ్లాక్, సత్యవతి నగర్, తాడేపల్లిగూడెం-534101. 2) శ్రీ వేములమండ వెంకటరాజు, తండ్రి: వేములమండ నారాయణరాజు, ఫ్లాట్ నెం.304, సూర్య చంద్ర టవర్స్, డి.నెం.7-40-1, 7వ బ్లాక్, సత్యవతి నగర్, తాడేపల్లిగూడెం-534101, ప.గో.జిల్లా, ఆం.ప్ర. 3) శ్రీ వేములమండ వెంకటరాజు, తండ్రి: వేములమండ నారాయణరాజు, వెలమవారి వీధి, డి.నెం.382, వీధి నెం.100, బొబ్బిలి, విజయనగరం-535558.
బకాయి మొత్తం : రూ.26,59,388/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఖర్చులతో సహా
స్థిరాస్తి వివరములు : తాడేపల్లిగూడెం, సత్యవతి నగర్, వార్డు నెం.11, ... 7వ బ్లాక్, డి.నెం.7-40-1, ఆర్ ఎస్ నెం.334/2బి, సూర్య చంద్ర టవర్స్ వద్ద మొత్తము 844 చ.గ.ల విస్తీర్ణం నందలి అవిభాజ్యపు మరియు ... 41 చ.గ. గల నివాస ఫ్లాట్ నెం.400.
ఫ్లాట్ హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఉమ్మడి వరండా, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఉమ్మడి వరండా.

రిజర్వు ధర : రూ.19,75,000/- | ధరావత్తు (10%) : రూ.1,97,500/-

14. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ వేములమండ వెంకటరాజు, తండ్రి: వేములమండ నారాయణరాజు, ఫ్లాట్ నెం.304, సూర్య చంద్ర టవర్స్, డి.నెం.7-40-1, 7వ బ్లాక్, సత్యవతి నగర్, తాడేపల్లిగూడెం-534101. 2) శ్రీ వేములమండ వెంకట కృష్ణంరాజు, తండ్రి: వేములమండ వెంకటరాజు, ... 6) శ్రీ వేములమండ వెంకట కృష్ణంరాజు, తండ్రి: వేములమండ వెంకటరాజు, ...

రిజర్వు ధర : రూ.19,75,000/- | ధరావత్తు (10%) : రూ.1,97,500/-

15. ...

రిజర్వు ధర : రూ.19,75,000/- | ధరావత్తు (10%) : రూ.1,97,500/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.464701980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడేపల్లిగూడెం బ్రాంచ్. IFSC Code UBIN0546470

మార్కెట్ ఏరియా బ్రాంచ్ - తాడేపల్లిగూడెం, ఫోన్ నెం: 08818-224466

16. ...

రిజర్వు ధర : రూ.7,50,000/- | ధరావత్తు (10%) : రూ.75,000/-

రిజర్వు ధర : రూ.50,40,000/- | ధరావత్తు (10%) : రూ.5,04,000/-

17. ...

రిజర్వు ధర : రూ.49,57,000/- | ధరావత్తు (10%) : రూ.4,95,700/-

18. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ అడబాల వెంకటేశ్వర రావు, తండ్రి : ... 2-103/ఎ, అడబాల వారి వీధి, వెంకటాద్రి అప్పారావుపురం గ్రామం, ఉంగుటూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534165. 2) శ్రీమతి అడబాల సత్య స్వరూప, భర్త : వెంకటేశ్వర రావు, 2-103/ఎ, అడబాల వారి వీధి, వెంకటాద్రి అప్పారావుపురం గ్రామం, ఉంగుటూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534165.
బకాయిమొత్తం : రూ.5,23,393/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, ఉంగుటూరు మండలం, వెంకటాద్రి అప్పారావుపురం గ్రామం, అడబాల వారి వీధి, ఆర్.యస్.నెం.50/1, ఇంటి నెం.2-103/ఎ ...

రిజర్వు ధర : రూ. 11,20,000/- | ధరావత్తు (10%) : రూ.1,12,000/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.235711980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మార్కెట్ ఏరియా బ్రాంచ్ - తాడేపల్లిగూడెం. IFSC Code UBIN0823571

ప్రగడవరం బ్రాంచ్, ఫోన్ నెం: 08823-274221

19. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ గొర్ల సత్యవతి ..., ఇంటి నెం.7-63, ప్రగడవరం గ్రామం, చింతలపూడి మండలం, ప.గో.జిల్లా. 2) శ్రీ గొర్ల శ్రీనివాస రెడ్డి, ..., ఇంటి నెం.7-63, ప్రగడవరం గ్రామం, చింతలపూడి మండలం, ప.గో.జిల్లా. 3) శ్రీ ... రెడ్డి, ప్రగడవరం గ్రామం, చింతలపూడి మండలం, ప.గో.జిల్లా.
బకాయి మొత్తం : రూ. 19,78,807/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి మండలం, ప్రగడవరం గ్రామం, ... ఆర్.యస్.నెం.431-2 లోని ఎ.0.20 సెంట్లు లేదా 968 చ.గ.లు (ఎ.0.49 సెంట్లులోని) రెసిడెన్షియల్ భూమి మరియు భవనమునకు ...

రిజర్వు ధర : రూ. 53,10,000/- | ధరావత్తు (10%) : రూ.5,31,000/-

20. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ ... సత్యనారాయణ, తండ్రి : బాబూరావు, ఫ్లాటు నెం.401, ... చింతలపూడి, ప.గో.జిల్లా, 2) శ్రీ ఆచంట జనార్ధన రావు, తండ్రి : వెంకటరామయ్య, ... చింతలపూడి, ప.గో.జిల్లా.
బకాయి మొత్తం : రూ.6,80,104/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ప.గో.జిల్లా, చింతలపూడి, ... ఆర్.యస్.నెం.782/1, డి.నెం.17-61 ... ఫ్లాటు నెం.401 ...

రిజర్వు ధర : రూ.16,20,000/- | ధరావత్తు (10%) : రూ.1,62,000/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.041311980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రగడవరం బ్రాంచ్. IFSC Code UBIN0804134

చింతలపూడి బ్రాంచ్, ఫోన్ నెం: 08823-222242

21. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) మెస్సర్స్ లక్ష్మీ నారాయణ ట్రేడర్స్, ... 16/48, ఏలూరు రోడ్డు, ... చింతలపూడి, పశ్చిమ గోదావరి జిల్లా. 2) శ్రీ ... రామకృష్ణ, డోర్ నెం.15-138, ఫ్లాటు నెం.303, శ్రీనివాస టవర్స్, ... చింతలపూడి, ప.గో.జిల్లా. 3) ...
బకాయి మొత్తం : రూ.4,66,049.62 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు - 1 : ప.గో.జిల్లా, చింతలపూడి, ... శ్రీనివాస టవర్స్, ఆర్.యస్.నెం.726/2 లోని డి.నెం.15-138 వద్ద 568.30 చ.గ.లు మొత్తం విస్తీర్ణం లో ... ఫ్లాటు నెం.303 ...

రిజర్వు ధర : రూ. 18,00,000/- | ధరావత్తు (10%) : రూ.1,80,000/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం007911980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చింతలపూడి బ్రాంచ్. IFSC Code UBIN0800791

తంగెళ్ళమూడి బ్రాంచ్, ఫోన్ నెం: 08812-221167

22. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ మారిశెట్టి రాంబాబు, తండ్రి : శ్రీ మారిశెట్టి సత్యనారాయణ, ఇంటి నెం.3-124/1, రామసింగవరం, పెదవేగి మండలం, ప.గో.జిల్లా-534450. 2) శ్రీమతి మారిశెట్టి గీతా వెంకటలక్ష్మి, భర్త: మారిశెట్టి రాంబాబు, ఇంటి నెం.3-124/1, రామసింగవరం, పెదవేగి మండలం, ప.గో. జిల్లా-534450.
బకాయి మొత్తం : రూ.10,26,300/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ప.గో.జిల్లా, పెదవేగి మండలం, రామసింగవరం, ఇంటి నెం.3-124/1, ఆర్ ఎస్ నెం.159 లో 484 చ.గ.ల విస్తీర్ణం గల భూమి ...

రిజర్వు ధర : రూ.22,50,000/- | ధరావత్తు (10%) : రూ.2,25000/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.217311980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తంగెళ్ళమూడి బ్రాంచ్. IFSC Code UBIN0821730

ఇ-వేలం తేది & సమయం : 28.03.2023 తేదీన మధ్యాహ్నం 2.00 గం.నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు

వేలం ముగిసే ముందు చివరి 10 ని.ల వ్యవధిలో వేలం వేయబడితే ఇ-వేలం యొక్క ముగింపు సమయం ప్రతి 10 ని.లకు పొడిగించబడుతుంది.

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది & సమయము : తేది.27-03-2023, సాయంత్రం గం.4-00 ల వరకు

కనిష్ఠ బిడ్ మొత్తము పై బిడ్ పెంపుదల మొత్తము రూ.10,000/- అధికముగా ఉండవలెను. | బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తులపై శాఖల్లో గల వివరములు : తెలిసినంత వరకు ఏమీలేవు

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు ... https://ibapi.in లింక్‌ను సందర్శించగలరు. ... www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన రుణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 08-03-2023, ప్రదేశం : ఏలూరు | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా